TGTEL/25/A0827

# ప్రజా దివాస్

తెలుగు దినపత్రిక

విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని వెలియజేస్తూ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా..? బాధ్యతాయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా...? అయితే రండి... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

సెల్ : 9440060406

నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టర్‌లు కావలెను...

సంపుటి : 1 | సంచిక :124 | prajadivvs57@gmail. com | శనివారం 28, మార్చి 2026 | ఎడిటర్: ఎస్ ఎన్ డి మౌనిక రవికుమార్ | పేజీలు : 4 | వెల : 3/-




## ఇంధన సంక్షోభంపై ప్రధాని మోదీ భేటీ

- సీఎంలతో అత్యవసర చర్చలు
- హోర్ముజ్ జలసంధి మూసివేత భయాల నేపథ్యంలో 'టీమ్ ఇండియా' స్పిరిట్
- పెట్రోల్, డీజిల్, ఎల్‌పీజీ సరఫరాపై అప్రమత్తంగా ఉండాలని రాష్ట్రాలకు ఆదేశం
- కోవిడ్ తరహాలోనే కలిసికట్టుగా పోరాడదామని పిలుపునిచ్చిన ప్రధాని
- చంద్రబాబు, రేవంత్ రెడ్డి సహా పలువురు ముఖ్యమంత్రుల భాగస్వామ్యం

పశ్చిమాసియాలో ముదురుతున్న ఉద్రిక్తతలు, ప్రపంచవ్యాప్తంగా చమురు సరఫరాకు కీలకమైన హోర్ముజ్ జలసంధి మూసివేత భయాల నేపథ్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం సాయంత్రం దేశంలోని రాష్ట్రాల ముఖ్య మంత్రులతో అత్యవసర వీడియో కాన్ఫ రెన్స్ నిర్వహించారు. అంతర్జాతీయ సంక్షోభం కారణంగా భారత్‌పై పడే ప్రభావాన్ని ఎదు-ర్కోవడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సన్నద్ధంగా ఉండాలని ప్రధాని కోరారు.

2

## లాక్‌డౌన్ వార్తలు అవాస్తవం




- సోషల్ మీడియాలో వస్తున్న పుకార్లను నమ్మవద్దు
- చమురు, గ్యాస్ సరఫరాకు అంతరాయం లేదు
- కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరి
- ప్రజలు ప్రశాంతంగా, ఐక్యంగా ఉండాలని విజ్ఞప్తి

# కమనీయం.. సీతారాముల కల్యాణం

కనుల పండువగా కల్యాణోత్సవం | భారీగా హాజరైన ప్రజలు





పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన సీఎం దంపతులు


- రామనామంతో మార్మోగిన భద్రాద్రి..
- భారీగా హాజరైన ప్రజలు
- పలువురు మంత్రులు, ప్రముఖుల రాక

భద్రాచలంలో వేదపండితుల మంత్రోచ్ఛారణలతో సీతారాముల కల్యాణోత్సవం కనుల పండువగా కొనసాగింది. రాములవారిని, సీతమ్మను మిథిలా మండపంలో వేంచేసి కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సీతారాముల కల్యాణాన్ని తిలకించేందుకు తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. ప్రభుత్వం తరపున సీఎం రేవంత్‌రెడ్డి, గీత దంపతులు పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. కల్యాణోత్సవంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు భద్రాచలం ఆలయ అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ భూమిపూజ చేశారు. తొలి విడతలో రూ.351 కోట్లతో చేపట్టే పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో శ్రీసీతారాముల కల్యాణోత్సవంఅంగరంగ వైభవంగా జరిగింది.

మిగతా 2 లో

> శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని భద్రాద్రిలో శ్రీసీతారాముల కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా, కమనీయంగా జరిగింది. వేద పండితుల మంత్రోచ్ఛారణలు, మంగళ వాయిద్యాల నడుమ లోక కల్యాణార్థం సాగిన ఈ వేడుకను వీక్షించేందుకు తెలుగు రాష్ట్రాల నుంచే కాక దేశం నలుమూలల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. మిథిలా స్టేడియంలోని కల్యాణ మండపంలో అభిజిత్ లగ్నంలో సీతమ్మ మెడలో రామయ్య మాంగళ్యధారణ చేయడంతో భక్తజనం పులకించిపోయింది.






నేడు గంట పాటు కరెంటు బంద్

# ఎర్త్ అవర్!

భూమాతకు మనమిచ్చే బహుమతి

## రాత్రి ఎనిమిదిన్నర నుంచి చీకట్లోకి

- సిడ్నీలో పుట్టి విశ్వవ్యాప్తమైన ఉద్యమం..
- భూతాపంపై పోరుకు మహా సంకల్పం

పెరుగుతున్న కాలుష్యంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న భూగోళానికి కాస్త ఉపశమనం కలిగించేలా ప్రతి ఏడాదీ మార్చి చివరి శనివారం రాత్రి 8.30 నుంచి 9.30 గంటల వరకు విద్యుత్ దీపాలను ఆర్పేసి, ప్రకృతితో మనకున్న బంధాన్ని చాటుకునేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాల్సిన ఆవశ్యకతను ఈ ఎర్త్ అవర్ గుర్తుచేస్తోంది.



## ఇక తెలంగాణ ఆడబిడ్డ పార్టీ

25న పార్టీ పేరు, జెండా, ఎజెండా ప్రకటిస్తా

మేడ్చల్ మునీరాబాద్ వేదికగా పార్టీని వెల్లడిస్తా

శ్రీరామనవమి రోజు కాబట్టి ప్రకటన చేస్తున్నా


తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రకటన

.. వివరాలు 2లో

# పెట్రోల్ ఫుల్

- అవసరానికి మించి అందుబాటులో ఇంధనం
- గణాంకాలను వెల్లడించిన రాష్ట్ర ప్రభుత్వం
- వదంతులు నమ్మవద్దని ప్రజలకు భరోసా
- బంకుల వద్ద క్యూ కట్టాల్సిన అవసరం లేదు


2



## మూడ్రోజుల్లో ఈదురుగాలుల వర్షం

తెలుగు రాష్ట్రాలకు వాతావరణ శాఖ హెచ్చరిక

2





# ఇంధన సంక్షోభంపై మోదీ భేటీ

**న్యూఢిల్లీ:** పశ్చిమాసియాలో ముదురుతున్న ఉద్రిక్తతలు, ప్రపంచవ్యాప్తంగా చమురు సరఫరాకు కీలకమైన హోర్ముజ్ జలసంధి మూసివేత భయాల నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం సాయంత్రం దేశంలోని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో అత్యవసర వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అంతర్జాతీయ సంక్షోభం కారణంగా భారత్‌పై పడే ప్రభావాన్ని ఎదుర్కోవడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సన్నద్ధంగా ఉండాలని ప్రధాని కోరారు. ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాల సీఎంలు మినహా దాదాపు అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈ వర్చువల్ సమావేశంలో పాల్గొన్నారు. దేశ ఇంధన అవసరాలను తీర్చేందుకు కేంద్రం అన్ని చర్యలు తీసుకుంటున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో అమలు కోసం రాష్ట్రాల సహకారం అత్యవసరమని ప్రధాని పేర్కొన్నారు. పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ మరియు ఎరువుల సరఫరాలో ఎటువంటి జాప్యం జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. "గతంలో కోవిడ్ మహమ్మారిని ఏ విధంగానైతే సమష్టిగా ఎదుర్కొన్నామో, ఇప్పుడు తలెత్తిన తాజా పరిస్థితులను కూడా అదే 'టీమ్ ఇండియా' స్పిరిట్‌తో అధిగమించాలి" అని ప్రధాని పిలుపునిచ్చారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరగకుండా, కృత్రిమ కొరత సృష్టించకుండా రాష్ట్రాలు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కీలక సమావేశంలో కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్‌లతో పాటు ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ సహా పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొన్నారు. పశ్చిమాసియాలో పరిస్థితుల వల్ల అంతర్జాతీయంగా చమురు ధరలు పెరుగుతున్న తరుణంలో, సామాన్యుడిపై భారం పడకుండా రాష్ట్రాలు సహకరించాలని కేంద్రం విజ్ఞప్తి చేసింది.

# ఇక తెలంగాణ ఆడబిడ్డ పార్టీ

**25న పార్టీ పేరును,జెండాను, ఎజెండాను ప్రకటిస్తా**

**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రకటన**



తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కీలక ప్రకటన చేశారు. ఏప్రిల్ 25న ఉదయం 10గంటలకు నూతన రాజకీయ పార్టీ స్థాపించబోతున్నట్లు వెల్లడించారు. మేడ్చల్ జిల్లా మునీరాబాద్‌లోని అధ్వయ కన్వెన్షన్‌లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పార్టీ ప్రకటన చేయబోతున్నట్లు చెప్పారు. అదే రోజు పార్టీ పేరు, జెండాను ప్రకటిస్తామన్నారు. శ్రీరామనవమి మంచి రోజు కాబట్టి ఇవాళ ప్రకటన చేస్తున్నట్లు చెప్పారు. యువత, మహిళలకు మా పార్టీలో మంచి స్థానం ఉంటుంది. ఇన్నాళ్లూ మగవాళ్లు ఏర్పాటు చేసిన పార్టీలను చూశారు. తెలంగాణ ఆడబిడ్డగా నేను పార్టీ పెడితే ఎలా ఉంటుందో మీరే చూస్తారని అన్నారు. ఈ మేరకు నూతన రాజకీయ పార్టీపై గతకొంతకాలంగా వస్తున్న ఊహాగానాలకు తెరదించుతూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కీలక ప్రకటన చేశారు. ఏప్రిల్ 25న ఉదయం 10 గంటలకు కొత్త పార్టీని స్థాపించనున్నట్లు తెలిపారు. మేడ్చల్‌లోని మునీరాబాద్ వద్ద అద్వయ ఫంక్షన్ హాలులో జెండా ఆవిష్కరణ చేస్తామని ప్రకటించారు. ఆ సమయంలోనే పార్టీ పేరును కూడా ప్రకటించనున్నట్లు తెలిపారు. కార్యకర్తలంతా సమయానికి చేరుకోవాలని, ప్రతి గ్రామం నుంచి తరలి రావాలని కవిత పిలుపునిచ్చారు. జయశంకర్ పేరు పెట్టుకుంటామని చెప్పారు. యువతకు, మహిళలకు ప్రాధాన్యం ఇస్తామని వెల్లడించారు. ఆడబిడ్డల్లో మార్పు తేవడానికి ఒక ఆడబిడ్డగా ఈ పార్టీని పెడుతున్నానని తెలిపారు. బీసీ బిల్లు సాధించడం తమ వల్లనే సాధ్యమవుతుందని అన్నారు. బీసీలు, దళితులు, గిరిజనులు, మైనారిటీలు తరలిరావాలని కవిత పిలుపునిచ్చారు. తెలంగాణ రాజకీయాలను శ్రీరాముడి స్ఫూర్తితో గమనించాలని కవిత అన్నారు. 'నేను నిజామాబాద్ బిడ్డను.. నిజామాబాద్ మట్టి మంచిది.. ఇక్కడ తీసుకునే ఏ నిర్ణయమైనా సక్సెస్ అయింది' అని తెలిపారు. నీళ్లు, నిధులు, నియామకాలు సంపూర్ణంగా సాధించలేకపోయామన్నారు. రోజూ ప్రజల అవస్థలు చూస్తున్నామని కవిత వ్యాఖ్యానించారు. కచ్చితంగా ఒక కొత్త రాజకీయ పార్టీ రావాల్సిన అవసరం ఉందన్నారు. అందరూ మెచ్చేలా ఆ పార్టీ ఉండాలని అభిప్రాయపడ్డారు. సర్వోదయ తెలంగాణ రావాలని కవిత పేర్కొన్నారు. మేము ఎవ్వరికీ బీ పార్టీ కాము. మాది నంబర్ వన్ పార్టీ అవుతుంది. శ్రీరాముడి స్ఫూర్తితో, సిద్ధాంతాలను ఆదర్శంగా తీసుకుని పని చేస్తాం. ఎక్కడి నుంచి పోటీ చేయాలనేది పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. 95 శాతం తెలంగాణ ప్రాంతీయ పార్టీగా, ఇంటి పార్టీగా రాబోతోంది. ప్రజా సమస్యలపై వెంటపడి అడగాలి. ఎంపీ అర్వింద్ మతిమరుపు నాయకుడు. రైల్వే ఓవర్ బ్రిడ్జ్‌ల జాప్యానికి నేనే కారణం అన్నారు. ఆయన వచ్చాక ఏం చేస్తున్నారు. అవసరమైతే ఢిల్లీలో లాబీ చేస్తా, గల్లీలో పని చేస్తా' అని కవిత స్పష్టం చేశారు.

# మూడ్రోజుల్లో ఈదురుగాలుల వర్షం

**తెలుగు రాష్ట్రాలకు వాతావరణశాఖ హెచ్చరిక**

వేసవి భానుడి భగభగలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న తెలుగు రాష్ట్రాల ప్రజలకు వాతావరణ శాఖ కాస్త ఉపశమనం కలిగించే వార్తను అందించింది. గత కొన్ని రోజులుగా రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలతో సతమతమవుతున్న ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో రానున్న మూడు రోజుల పాటు వాతావరణం చల్లబడనుందని అంచనా వేసింది. ముఖ్యంగా కొన్ని ప్రాంతాల్లో ఈదురుగాలులతో కూడిన అకాల వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. తెలంగాణపై ప్రస్తుతం ఉన్న వాతావరణ ద్రోణి ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. మరత్వాడా నుంచి కర్ణాటక తీరం వరకు సముద్ర మట్టానికి సుమారు 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఏర్పడిన ఈ ద్రోణి కారణంగా రాష్ట్రవ్యాప్తంగా వాతావరణంలో మార్పులు సంభవించాయి. దీని ఫలితంగా శుక్ర, శని, ఆదివారాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ముఖ్యంగా వర్షం కురిసే సమయంలో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీస్తాయని, ఉరుములు మెరుపులతో కూడిన జల్లులు పడతాయని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. అయితే.. ఈ ఉపశమనం తాత్కాలికమేనని, వచ్చే వారం నుంచి ఎండల తీవ్రత మళ్లీ పెరిగే అవకాశం ఉందని, సాధారణం కంటే 2 నుంచి 3 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు అధికం కావచ్చని అధికారులు వెల్లడించారు.

# కమనీయం.. సీతారాముల కల్యాణం

మొదటి పేజీ తరువాయి

మిథిలా స్టేడియంలోని మండపంలో వేద మంత్రోచ్ఛరణల నడుమ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా శ్రీసీతారాములను పల్లకిలో ఊరేగింపుగా మండపానికి తీసుకొచ్చారు. శుక్రవారం ఉదయం 10:30 గంటలకు స్వామివారి కల్యాణ ఘట్టం మొదలైంది. అభిజిత్ లగ్నంలో సీతారామయ్యల శిరస్సుపై ఆలయ అర్చకులు జీలకర్ర, బెల్లం పెట్టారు. ఆపై సీతమ్మ మెడలో రామయ్య మాంగళ్యధారణ చేశారు. అనంతరం తలంబ్రాల వేడుక నిర్వహించారు. ఆలయ అర్చకులు ఇతర కార్యక్రమాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. భద్రాద్రిలో జరుగుతున్న సీతారామయ్య కల్యాణాన్ని వీక్షించేందుకు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా వివిధ రాష్ట్రాల నుంచి శ్రీరాముని భక్తులు భారీగా తరలివచ్చారు. శ్రీరామ నామస్మరణతో మిథిలా స్టేడియం ప్రాంగణం మార్మోగింది. సీతారాముల కల్యాణం సందర్భంగా మిథిలా స్టేడియంతో పాటు రామయ్య దేవాలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. భక్తులు భారీగా తరలిరావడంతో.. వారికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా దేవస్థానం అధికారులు, సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు. లక్షల మంది భక్తులు ఆలయానికి చేరుకుని పెళ్లి వేడుకను కనులవిందుగా తిలకించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగలేటి సహా పలువురు ప్రముఖులు వేడుకలో పాల్గొన్నారు. శుక్రవారం ఉదయం బేగంపేట విమానాశ్రయం నుంచి కుటుంబసమేతంగా సారపాక హెలిప్యాడ్‌కు చేరుకున్నారు. అనంతరం రోడ్డుమార్గాన భద్రాద్రి రాములవారి ఆలయం వద్దకు వెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున స్వామిఅమ్మవార్ల వివాహ మహోత్సవానికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఉదయం 11:35 నుంచి మధ్యాహ్నం 12:25 వరకు మిథిలా స్టేడియంలో జరిగిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం సారపాక హెలిప్యాడ్ నుంచి హైదరాబాద్‌కు తిరిగి బయలుదేరారు.







# తెలంగాణలో ఫుల్‌గా పెట్రో నిల్వలు!

- అవసరానికి మించి అందుబాటులో ఇంధనం
- గణాంకాలను వెల్లడించిన రాష్ట్ర ప్రభుత్వం
- వదంతులు నమ్మవద్దని ప్రజలకు భరోసా
- బంకుల వద్ద క్యూ కట్టాల్సిన అవసరం లేదు

తెలంగాణ రాష్ట్రంలో ఇంధన సరఫరాకు సంబంధించి ప్రజల్లో నెలకొన్న సందేహాలను నివృత్తి చేస్తూ ప్రభుత్వం తాజా నివేదికను విడుదల చేసింది. మార్చి 27వ తేదీ నాటి అధికారిక గణాంకాల ప్రకారం రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ నిల్వలు డిమాండ్ కంటే అత్యధికంగా అందుబాటులో ఉన్నాయని స్పష్టమైంది. సాధారణంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రతిరోజూ అవసరమయ్యే ఇంధన పరిమాణం కంటే మార్చి 26వ తేదీన జరిగిన సరఫరా దాదాపు రెండింతలు ఎక్కువగా ఉండటం గమనార్హం. ఇది రవాణా రంగం, సామాన్య వినియోగదారులకు పెద్ద ఊరటనిచ్చే అంశం.

**పెట్రోల్ నిల్వలు పుష్కలం**

పెట్రోల్ వినియోగాన్ని పరిశీలిస్తే రాష్ట్రంలో రోజువారీ సగటు సరఫరా 5,883 కిలో లీటర్లుగా ఉంటుంది. అయితే మార్చి 26వ తేదీ నాటికి ఏకంగా 16,609 కిలో లీటర్ల పెట్రోల్ ను సరఫరా చేశారు. అంటే సాధారణ డిమాండ్ కంటే 182 శాతం అధికంగా పెట్రోల్ అందుబాటులో ఉంది. అదేవిధంగా రవాణా, వ్యవసాయ రంగాలకు అత్యంత కీలకమైన డీజిల్ సరఫరా కూడా ఆశాజనకంగా ఉంది. రోజువారీ సగటు అవసరం 7,348 కిలో లీటర్లు కాగా ప్రభుత్వం ఏకంగా 19,580 కిలో లీటర్లను సరఫరా చేసింది. ఇది సాధారణ డిమాండ్ కంటే 167 శాతం ఎక్కువ.

**వదంతులు నమ్మవద్దు**

మొత్తంగా చూస్తే రాష్ట్రవ్యాప్తంగా ఇంధన అవసరాలు తీర్చడానికి అవసరమైన సగటు 13,231 కిలో లీటర్లు అయితే ప్రస్తుతం సరఫరా అవుతున్న పరిమాణం 36,189 కిలో లీటర్లుగా నమోదైంది. ఈ గణాంకాలను బట్టి చూస్తే



రాష్ట్రంలో ఎక్కడా ఇంధన కొరత లేదని, సరఫరా వ్యవస్థ అత్యంత పటిష్టంగా ఉందని ప్రభుత్వం భరోసా ఇస్తోంది. ప్రజలు ఎలాంటి వదంతులను నమ్మవద్దని, ఇంధనం కోసం కంగారుపడి బంకుల వద్ద క్యూ కట్టాల్సిన అవసరం లేదని ఈ నివేదిక ద్వారా స్పష్టమవుతోంది. తెలంగాణ రైజింగ్ లక్ష్యంగా ఇంధన సరఫరాలో ఎక్కడా అంతరాయం కలగకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోంది.

# మంత్రి జూపల్లికి అంతర్జాతీయ శాంతి పురస్కారం



- బౌద్ధ వారసత్వ పరిరక్షణకు దక్కిన ప్రపంచ గుర్తింపు
- బుద్ధవనం ఇక 'వరల్డ్ పీస్ సెంటర్'
- 22 దేశాల ప్రతినిధుల సమక్షంలో పురస్కార ప్రదానం

విద్వేషాలు, విభేదాలతో సతమతమవుతున్న ఆధునిక ప్రపంచానికి గౌతమ బుద్ధుని కరుణ, అహింసలే మార్గదర్శకాలని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. శుక్రవారం హైదరాబాద్ లోని హరిత ప్లాజాలో జరిగిన అంతర్జాతీయ బౌద్ధ శాంతి సదస్సు 2026లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బౌద్ధ వారసత్వ పరిరక్షణ, ప్రపంచ శాంతి స్థాపనలో, అంతర్జాతీయ సాంస్కృతిక మార్పిడిలో మంత్రి చూపుతున్న చొరవను గుర్తిస్తూ ఇంటర్నేషనల్ ఇంటర్ ఛేంజ్ డెవలప్ మెంట్ అసోసియేషన్ ఆయనకు ప్రతిష్టాత్మకమైన 'గ్రాండ్ ప్రైజ్ ఫర్ కాంట్రిబ్యూషన్ టు వరల్డ్ పీస్' అవార్డును ప్రదానం చేసింది. అసోసియేషన్ అధ్యక్షుడు మున్ యోంగ్ జో ఈ పురస్కారాన్ని అందజేస్తూ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నవారికి ఆసరాగా నిలుస్తూ మానవ విలువల కోసం కృషి చేస్తున్న మంత్రి సేవలను కొనియాడారు. ఈ అవార్డు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న శాంతి, అహింస విలువలకు లభించిన గుర్తింపు అని మంత్రి తెలిపారు.

**బౌద్ధ వైభవానికి నిలయం**

తెలంగాణ గడ్డ వేల ఏళ్లుగా బౌద్ధ వైభవానికి నిలయమని మంత్రి గుర్తుచేశారు. కృష్ణా నదీ తీరాన ఆచార్య నాగార్జునుడు మాధ్యమిక వాదాన్ని, శూన్యతా సిద్ధాంతాన్ని ప్రవచించి ఈ ప్రాంతాన్ని విశ్వవిద్యాలయంగా తీర్చిదిద్దారని కొనియాడారు. ఫణిగిరి, నేలకొండపల్లి, ధూళికట్ట, కోటిలింగాల వంటి చారిత్రక ప్రదేశాలు కేవలం పురావస్తు కేంద్రాలు మాత్రమే కావని, అవి మన మహోజ్వల నాగరికతకు సజీవ సాక్ష్యాలని అభివర్ణించారు. ఈ చారిత్రక క్షేత్రాల సంరక్షణ, అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. సమగ్ర బౌద్ధ పర్యాటక వలయాన్ని రూపుదిద్దుతూ యాత్రికులకు ప్రపంచ స్థాయి అనుభవం కల్పించనున్నట్లు వెల్లడించారు.

**గ్లోబల్ పీస్ సెంటర్ గా బుద్ధవనం**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణను అంతర్జాతీయ బౌద్ధ పర్యాటక చిత్రపటంలో అగ్రగామిగా నిలబెడతామని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. నాగార్జున సాగర్ వద్ద 274 ఎకరాల్లో నిర్మించిన బుద్ధవనం ఇకపై గ్లోబల్ పీస్ సెంటర్ గా విరాజిల్లుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో బుద్ధవనం ప్రాజెక్ట్ నిర్వహించిన ఈ సదస్సు ప్రపంచ శాంతి దిశగా కొత్త పుంతలు తొక్కుతుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీలంక బౌద్ధ శాసన మంత్రి ప్రొఫెసర్ హినిదుమ సునీల్ సేనెవి, వియత్నాం ప్రతినిధి డాక్టర్ తిచ్ నాత్ తు, బుద్ధవనం ప్రాజెక్ట్ స్పెషల్ ఆఫీసర్ మల్లేపల్లి లక్ష్మయ్య, పురావస్తు శాఖ డైరెక్టర్ అర్జున్ రావు, సదస్సు కోఆర్డినేటర్ శివనాగి రెడ్డి పాల్గొన్నారు. వీరితో పాటు 22 దేశాల నుంచి వచ్చిన 150 మంది ప్రతినిధులు ఈ వేడుకలో భాగస్వాములయ్యారు.

# బస్సు ప్రమాద కేసులో యజమాని అరెస్ట్

- నెల్లూరుకు పారిపోతుండగా పట్టుకున్న పోలీసులు
- ప్రమాద సమయంలో డ్రైవింగ్ సీటులో హరికృష్ణారెడ్డే
- నిందితుడిని మార్కాపురం



: మార్కాపురం బస్సు ప్రమాద ఘటనలో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. బస్సు యజమాని, డ్రైవర్ పి. హరికృష్ణారెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. రాయవరం వద్ద గురువారం ప్రైవేటు ట్రావెల్స్ బస్సు - కంకర టిప్పర్ లారీ ఢీకొన్న ఘటనలో 14 మంది మృతి చెందిన విషయం తెలిసిందే. బస్సు ప్రమాద సమయంలో హరికృష్ణారెడ్డి డ్రైవింగ్ చేసినట్లు పోలీసులు గుర్తించారు. ప్రమాదం జరిగిన వెంటనే ప్రయాణికులను గాలికొదిలేసి హరికృష్ణారెడ్డి పరారయ్యాడు. నెల్లూరుకు పారిపోతుండగా గురువారం సాయంత్రమే పామూరు శివారులో పోలీసులు అతడిని పట్టుకున్నారు. నేడు సాయంత్రం మార్కాపురం పోలీస్ స్టేషన్ కు తరలించే అవకాశం ఉంది.

# వేములవాడలో వైభవంగా రాములోరి కళ్యాణం

**- పాల్గొన్న విప్ ఆది శ్రీనివాస్**
**- శివార్చన వేదికపై సీతారాముల పరిణయ వేడుక:**
**లక్షలాదిగా తరలివచ్చిన భక్తులు**



**వేములవాడ/ప్రజాదివాస్ మార్చి 27** దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీరామనవమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఆలయ పార్కింగ్ ప్రాంగణంలోని శివార్చన వేదికపై శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేదికను రంగురంగుల పుష్పాలు మరియు మామిడి ఆకులు, అరటి తోరణాలతో అద్భుతంగా అలంకరించారు. ఈ పవిత్ర క్రతువులో మరింగంటి విజయసారథి కర్ణ దంపతులు కన్యాదాతలుగా వ్యవహరించారు. స్వామివారి కళ్యాణాన్ని వీక్షించేందుకు రాష్ట్ర నలుమూలల నుండి లక్షలాది మంది భక్తులు తరలివచ్చారు. ఈ వేడుకకు ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించారు. కళ్యాణం అనంతరం భక్తులకు భారీ స్థాయిలో అన్నప్రసాద వితరణ చేశారు. జై శ్రీరామ్ నినాదాలతో వేములవాడ పురవీధులన్నీ ఆధ్యాత్మిక శోభను



# చీర్లవంచలో కన్నుల పండువగా సీతారాముల కళ్యాణం

**- పట్టువస్త్రాలు సమర్పించిన సర్పంచ్ దంపతులు**
**- సీతారాముల ఆశీస్సులు గ్రామానికి ఉండాలి: సర్పంచ్ కొలుగూరి కిరణ్మయి మధు**



**వేములవాడ/ప్రజాదివాస్ మార్చి 27** శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని వేములవాడ అర్బన్ మండలం చీర్లవంచ గ్రామంలో సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. గ్రామంలోని శ్రీరాముల వారి ఆలయంలో నిర్వహించిన ఈ వేడుకలకు భక్తులు పోటెత్తారు. లోక కళ్యాణార్థం అర్చక స్వాములు వేద మంత్రోచ్చారణల నడుమ, మంగళ వాయిద్యాల సాక్షిగా సీతారాముల కళ్యాణాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కొలుగూరి కిరణ్మయి మధు దంపతులు భక్తిశ్రద్ధలతో స్వామివారికి పట్టువస్త్రాలను సమర్పించారు. మంగళ హారతులు, కోలాటాల నడుమ ఊరేగింపుగా వచ్చి రాములోరిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం సర్పంచ్ దంపతులు మాట్లాడుతూ.. సీతారాముల పవిత్ర బంధం లోకానికి ఆదర్శమని, ఆ దివ్య దంపతుల ఆశీస్సులతో చీర్లవంచ గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా పాడి పంటలు సమృద్ధిగా పండాలని, గ్రామం సుభిక్షంగా ఉండాలని ఆ స్వామిని వేడుకున్నట్లు తెలిపారు. కళ్యాణోత్సవం అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తుల కోసం భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వందలాదిగా తరలివచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా గ్రామ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. రామనామ స్మరణతో చీర్లవంచ గ్రామం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో గ్రామ పురప్రముఖులు, వార్డు సభ్యులు, యువజన సంఘాల ప్రతినిధులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# రాములోరికి మున్సిపల్ ఆధ్వర్యంలో పట్టువస్త్రాలు సమర్పించిన విప్ ఆది శ్రీనివాస్, చైర్మన్ పుల్కం రాజు

**వేములవాడ/ప్రజాదివాస్ మార్చి 27** దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ రాజన్న క్షేత్రంలో శ్రీరామనవమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. లోక కళ్యాణార్థం శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం గుడి చెరువులో నిర్వహించిన శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణోత్సవానికి పురపాలక సంఘం తరపున పట్టువస్త్రాల సమర్పణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మరియు మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు కలిసి ఈ వేడుకలో పాల్గొని స్వామివారికి పట్టువస్త్రాలను సమర్పించారు. ముందుగా మున్సిపల్ కార్యాలయంలో పట్టువస్త్రాలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మంగళ వాయిద్యాలు, కోలాటాలు మరియు వేద మంత్రోచ్చారణల నడుమ పురవీధుల గుండా ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. మున్సిపల్ కార్యాలయం నుండి రాజన్న సన్నిధి వరకు సాగిన ఈ శోభాయాత్రలో భక్తులు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని జై శ్రీరామ్ నినాదాలతో మారుమోగించారు. ఆలయ ప్రధాన ద్వారం వద్ద దేవస్థాన అధికారులు వీరికి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మరియు పుల్కం రాజు మాట్లాడుతూ సీతారాముల పవిత్ర బంధం లోకానికి ఆదర్శమని కొనియాడారు. రాజన్న క్షేత్రంలో జరిగే ఈ మహోత్కార్యాన్ని వీక్షించేందుకు వచ్చే వేలాది మంది భక్తులకు మున్సిపాలిటీ తరపున పక్కాగా ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని



పట్టణంలోని ప్రధాన కూడళ్లలో చల్లని తాగునీరు మరియు మజ్జిగ పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. పారిశుధ్య నిర్వహణ కోసం అదనపు సిబ్బందిని కేటాయించామని, విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా మున్సిపల్ యంత్రాంగం నిరంతరం పర్యవేక్షిస్తోందని తెలిపారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, ముఖ్యంగా వేములవాడ నియోజకవర్గం పాడిపంటలతో విలసిల్లాలని ఆ దివ్యమూర్తులను వేడుకున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, వైస్ చైర్మన్ నరాల శేఖర్ తో పాటు వివిధ వార్డుల కౌన్సిలర్లు, రాజకీయ నాయకులు, మున్సిపల్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## ఫాజుల్ నగర్ అభయాంజనేయ స్వామి ఆలయంలో నవగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

**వైభవంగా రాములోరి కళ్యాణం - హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి**



**వేములవాడ/ప్రజాదివాస్ మార్చి 27** వేములవాడ రూరల్ మండలం ఫాజుల్ నగర్ గ్రామంలోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో నవగ్రహాల ప్రతిష్టాపన మరియు శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ పుణ్యకార్యక్రమానికి బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలో కౌన్సిలర్లు వంగల శ్రీనివాస్, మామిండ్ల అమర్నా, రేగుల శ్రీకాంత్, జంకె మధు, లికిత శేఖర్, మాజీ వైస్ ఎంపీపీ జక్కుల కవిత తిరుపతి, ఆలయ చైర్మన్ పోగుల రాకేష్, వైస్ చైర్మన్ చెక్కరి తిరుపతి మరియు బిజెపి నాయకులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి, విప్


**భీమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు**
**పూర్ణకుంభంతో స్వాగతం పలికిన ఆలయ అర్చకులు**
**హాజరైన కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే**



**వేములవాడ/ప్రజాదివాస్ మార్చి 27** శ్రీరామ నవమి సందర్భంగా వేములవాడలో శ్రీ సీతారాముల కల్యాణానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శుక్రవారం పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. అంతకుముందు మంత్రిని ఆలయ అతిథి గృహంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. శ్రీరామ నవమి సందర్భంగా సీతారాముల కల్యాణ వేడుకలు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో ఆధ్వర్యంలో శివార్చన స్టేజీ వద్ద నిర్వహించనుండగా, రాష్ట్ర ప్రభుత్వం తరఫున బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అందజేసేందుకు వచ్చి శ్రీ భీమేశ్వర స్వామి ఆలయానికి చేరుకోగా, అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ భీమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, శ్రీ సీతారాముల కల్యాణానికి పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. మంత్రి, ప్రభుత్వ విప్ నకు ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందజేసి, స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు .కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ శేఖర్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాకేష్, ఆర్డీవో రాధాబాయి, ఆలయ ఈఓ రమాదేవి, డీఎస్పీ శ్రీనివాసులు,తహసీల్దార్ జయంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారామచంద్ర కళ్యాణ మహోత్సవం కార్యక్రమం

**హనుమాన్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో**



**ముస్తాబాద్/ మార్చ్ 27 ప్రజా దివాస్** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ పట్టణంలోమంగళగడ్డ హనుమాన్ ఆలయంలో శ్రీరామ నవమి సంద ర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సీతారాముల స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించి,కళ్యాణం మహోత్సవ వేడుకలను అర్చకులు వేద పండితులు భక్తిశ్రద్ధలతో శుక్రవారం 10 గంటల 30 నిమిషాలకు అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా స్వామివారిప్రధాన వీధుల గుండా సీతారామ స్వామినీ ఊరేగింపుగా గ్రామ ప్రజలు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని రామనామ స్వరంతో ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో భాగంగా మం గళగడ్డ హనుమాన్ ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు తీర్థ ప్రసాదాలు అందించి అనంతరం అన్నప్రసాదాలు అందించారు కార్యక్రమంలో భక్తులు మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# అంగ రంగా వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం







**పెద్దపల్లి మార్చి 27 ప్రజా దివాస్**పెద్దపల్లి జిల్లా లోని ఎలిగేడు రాములపల్లి (ర్యాకలదేవ్ పల్లి )నాగలింగేశ్వర స్వామి ఆలయం లో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సీత రాముల కళ్యాణం లో అశేష భక్తజన సందోహం నడుమ ఆలయ అర్చకులు బృందం ఆగమ శాస్త్రోక్తంగా కల్యాణం మహోత్సవం ఘనంగా నిర్వహించారు భక్తులు పెద్దపల్లి జిల్లాలా నుండి ఉదయాన్నే వచ్చి స్వామి వారి మొక్కులు తీర్చుకొని సీత రాముల కళ్యాణం పాల్గొని కట్న కానుకలను సమర్పించారు ఆలయ కమిటీ ఆధ్యర్యంలో కళ్యాణం పాల్గొన్న భక్తులకు అన్నదానం నిర్వహించారు .ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ కల్యాణానికి వచ్చిన భక్తుల కొరకు మౌలిక వసతులు తాగునీరు చలువ పందిల్లు ఏర్పాటు చేసి రాజీవ్ రహదారి నుండి రాములపల్లి (ర్యాకల్ దేవ్ పల్లి)గుడి వరకు రవాణా సౌకర్యం కల్పించామని చెప్పారు స్వామివారి కృపకు పాత్రులై దర్శించుకున్న భక్తులకు ధన్యవాదాలు తెలిపారు ఈ కళ్యాణ మహోత్సవంలో ఆలయ అర్చక బృందం , ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## కొత్తూరులో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు





**ధర్మారం, మార్చి 27 ( ప్రజా దివాస్** ధర్మారం మండలం కొత్తూరు గ్రామంలో శ్రీరామనవమి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం వేద పండితుల మంత్రోచ్ఛరణల కన్నుల పండువగా జరిగింది. గ్రామ సర్పంచ్ భూక్య సంగీత ఆంజనేయులు ముఖ్య అతిథిగా హాజరై రాములోరికి పట్టు వస్త్రాలను సమర్పించారు. కళ్యాణాన్ని కనులారా వీక్షించేందుకు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సామల నాగభూషణం, వార్డు సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అడ్వకేట్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా ఆకారి రాజేశం



**ధర్మారం, మార్చి 27 ప్రజా దివాస్** ధర్మారం మండలం నంది మేడారం సివిల్ జడ్జి కోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్ నూతన కమిటీ (2026-27) జాయింట్ సెక్రెటరీగా ఆకారి రాజేశం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం కోర్టు ఆవరణలో జరిగిన ఎన్నికలలో న్యాయవాదుల సమక్షంలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆకారి రాజేశం మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన సీనియర్, జూనియర్ న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలిపారు. న్యాయవాదుల సంక్షేమం కోసం కృషి చేస్తానని, అసోసియేషన్ అభివృద్ధికి తన వంతు పాత్ర పోషిస్తానని అన్నారు.

# జిల్లాలో గ్యాస్ సిలిండర్లకు కొరతలేదు

**- ప్రజల అవసరాలకు అనుగుణంగా నిలువలు ఉన్నాయి**

**- కలెక్టర్ గరిమ అగ్రవాల్**



**రాజన్న సిరిసిల్ల, మార్చి - 27 ప్రజా దివాస్** జిల్లాలో గ్యాస్ సిలిండర్లకు కొరత లేదని కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్పష్టం చేశారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా జిల్లాలో సిలిండర్ల నిల్వలు ఉన్నాయని తెలిపారు. ఈ విషయంలో ఎలాంటి అపోహలు పడవద్దని, వదంతులు నమ్మవద్దని సూచించారు. గృహ వినియోగదారులు తొందరపడి గ్యాస్ బుక్ చేసుకోవద్దని తెలిపారు.తమ అవసరాలకు అనుగుణంగా గ్యాస్ బుకింగ్ చేసుకోవాలని సూచించారు. గ్యాస్ సిలిండర్ పక్కదారి పట్టినా.. బ్లాక్ దందా చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎల్‌పీజీ గ్యాస్ సరఫరా విషయమై జిల్లాలో కంట్రోల్ రూమ్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కంట్రోల్ రూమ్ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. జిల్లాలో ఎల్‌పీజీ గ్యాస్‌కు సంబంధించిన సమస్యలు ఎదురైతే వినియోగదారులు 80084 29738 ఫోన్ నంబర్‌కు సంప్రదించి తమ ఫిర్యాదులను తెలియ జేయవచ్చని పేర్కొన్నారు.ఎల్‌పీజీ గ్యాస్ సరఫరా, పంపిణీకి సంబంధించిన సమస్యలను పర్యవేక్షించడంతోపాటు వినియోగదారుల ఫిర్యాదులను స్వీకరించి, పరిష్కరించే చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.కంట్రోల్ రూమ్‌లో నమోదు అయ్యే ఫిర్యాదులను సంబంధిత అధికారులు, ఎల్‌పీజీ గ్యాస్ ఏజెన్సీలకు తెలియజేసి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు.

# శ్రీ రామనవమి వేడుకల్లో పాల్గొన్న కేటీఆర్



**రాజన్న సిరిసిల్ల జిల్లా మార్చి 27 ప్రజా దివాస్** ఎల్లారెడ్డిపేట మండలంలోని పలు గ్రామాలలోని ఆలయాలలోశ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కల్యాణ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. మండలంలోని గొల్లపల్లి బొప్పాపూర్ గ్రామాల మూడుగుళ్ల హనుమాన్ ఆలయంలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకల్లో సిరిసిల్ల నియోజక వర్గం శాసన సభ్యులు ,బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు.ఆలయంలో శ్రీ సీతారాములను దర్శించుకొని మొక్కుకున్నారు. ఆలయానికి చేరుకున్న కేటీఆర్ కు జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, చీటీ నర్సింగరావు, మాజీ జెడ్పిటిసి చీటీ లక్ష్మణ్ రావులు స్వాగతం పలికారు.కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు బొళ్ళు మల్లయ్య యాదవ్ కుటుంబ సభ్యులు,సర్పంచులు ఇల్లెందుల గీతాంజలి, కొండ రమేష్ పాల్గొని కేటీఆర్ తో పాటు పూజలు నిర్వహించారు. సీతారాముల కళ్యాణ వేడుకలను ఆలయ ప్రధాన పూజారి కృష్ణ మా చార్యుల ఆధ్వర్యంలో పలువురు పూజారులు సీతారాముల కళ్యాణాన్ని నిర్వహించారు. సీతారాముల కళ్యాణ అనంతరం పలువురు మహిళలు స్వామి వారికి ఒడిబియ్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ వేడుకల్లోఎల్లారెడ్డిపేట మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, భక్తులు,ప్రజలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన భక్తులు వివిధ పార్టీలకు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు,



# ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు నిరంతరం నిఘా

**- మూడు నెలల్లో 45 కేసులు నమోదు.**

**- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు -- జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.**




**రాజన్న సిరిసిల్ల జిల్లా మార్చి 27 ప్రజా దివాస్** జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను అరికట్టే దిశగా పోలీసు యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టి నిఘాను కఠినతరం చేసి నిరంతర తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ ఇసుక త్రవ్వకాలు, రవాణా చేపడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు.ఈ మేరకు శుక్రవారం రోజున ఒక ప్రకటన జారీ చేశారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా వచ్చేనెల ఒకటో తేదీ నుంచి మన ఇసుక వాహనం ద్వారా ఇసుక సరఫరా చేయాలని,అక్రమంగా ఇసుక రవాణా చేసిన ,నిల్వలు ఉంచిన వారిపైనా కేసులు నమోదు చేసి,సంబంధిత వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందన్నారు.గడిచిన మూడు నెలల వ్యవధిలో జిల్లాలో అక్రమ ఇసుక రవాణాపై వరుస దాడులు నిర్వహించి మొత్తం 45 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.ఇకపై కూడా అక్రమ ఇసుక రవాణాపై ఎలాంటి సడలింపు లేకుండా కఠినంగా వ్యవహరించాలని పోలీస్ స్టేషన్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు.ఇసుక అక్రమ రవాణా లేదా అక్రమ నిల్వలపై ఎలాంటి సమాచారం ఉన్నా వెంటనే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని అధికారులు తెలిపారు.

# బోడియా తండా గ్రామంలో గాలికుంటు పశు వైద్య శిబిరం ను సద్వినియోగం చేసుకోవాలి

**- గ్రామ సర్పంచ్ బోడ వీరు నాయక్**



**ఖమ్మం ప్రతినిధి మార్చి 27 ప్రజా దివాస్**జాతీయ పశు వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా శనివారం కూసుమంచి మండలం బోడియా తండా గ్రామం నందు అన్ని పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నారని గ్రామ సర్పంచ్ బోడ వీరు నాయక్ తెలిపారు. కూసుమంచి మండల పశు వైద్యాధికారి డాక్టర్ నీలాకాంత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ బోడ వీరు నాయక్ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం వారి సహాయంతో ప్రతి ఆరు నెలలకు చేపడుతున్న గాలికుంటు వ్యాధి నివారణ పశు వైద్య శిబిరాలను సద్వి నియోగం చేసుకొని పశుసంపదను సంరక్షించుకొని ఆర్థికంగా లబ్ధి పొందాలని తెలిపారు. ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల శిబిరం మార్చి 28 న నిర్వహిస్తున్నామని ప్రతి నాలుగు నెలలు నిండిన పశు వులకు సిబ్బంది తో టీకాలు వేయించాలని టీకాలు వేయించిన పశువుల ఆధార్ నెంబర్ గుర్తింపు ట్యాగ్ ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని టీకాలువేయిం చిన తర్వాత ఫోన్లో ఓటీపీ ద్వారా నమోదు చేయించి సహకరించగలరని కోరారు. గాలికుంటు వ్యాధి అంటువ్యాధి వైరస్ వలన సోకుతుంది ఈ వ్యాధి వలన మరణశాతం తక్కువ అయినప్పటికీ పశు వులలో ఉత్పాతకశక్తి పునరుత్పత్తి శక్తి సామర్థ్యం కుంటుపడుతుంది ఈ వ్యాధి తీవ్రత దేశవాళి పశు వుల కంటే సంకరజాతి పశు లలో ఎక్కువగా వస్తుందని, ఈ వ్యాధి సంభవిస్తే పాడి రైతులకు ఆర్థికంగా ఎక్కువ నష్టం జరుగుతుంది ఈ వ్యాధి లక్షణాలు వివరించారు. రైతు తన పశు వులకు తప్ప కుండా టీకాలు వేయించాలని తెలిపారు.